పోలీసు శాఖలో బదిలీలు

- ఎన్నికల నేపథ్యంలో సిద్ధం..!

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసు శాఖ బదిలీలకు సన్నద్ధమవుతోంది. మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న పోలీసు అధికారులకు స్థాన చలనం కలిగించనున్నారు. ఎస్ఐలు మరో సబ్ డివిజన్, సిఐ స్థాయి మొదలుకొని అదనపు ఎస్పీ స్థాయి అధికారులు మరో జిల్లాకు బదిలీ కానున్నారు. ఎన్నికల బదిలీ ప్రక్రియపై కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ ఇటీవల నాలుగు జిల్లాల ఎస్పీలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. మూడేళ్లు పూర్తి చేసుకున్న సిఐ, ఎస్ఐలను బదిలీ చేయడంతోపాటు గత ఎన్నికల్లో విమర్శలు ఎదుర్కొన్న పోలీసు అధికారులను లూప్‌లైన్ స్థానాలకు పంపనున్నారు. డిప్యూటేషన్లపై వేర్వేరు పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న సిబ్బందిని మాతృస్టేషన్లకు పంపనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8 సబ్ డివిజన్లలో 20 సర్కిళ్లు, 86 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. ఇందులో లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్లు 82 ఉన్నాయి. మొత్తం 40 మంది సిఐలు, 90 మంది ఎస్ఐలు ఉన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో నంద్యాల జిల్లాకు చెందిన పోలీసు అధికారులంతా కర్నూలు జిల్లాలో పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే పలువురు సిఐలు ఎన్నికల నిబంధనలను దృష్టిలో ఉంచుకుని బదిలీ చేయించుకుని వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 మంది సిఐలు, 46 మంది ఎస్ఐలకు స్థాన చలనం కలుగనున్నట్లు తెలిసింది. ఎన్నికల నాటికి ఎన్నికల కమిషన్ నిబంధనల్లో మార్పులు చేసే అవకాశముందని పోలీసు అధికారులు భావిస్తున్నారు. మూడేళ్లు పూర్తి చేసుకున్న అధికారులు పక్క జిల్లాలో స్థానం కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు తెలివిగా ముందుగా పొరుగు జిల్లాలో పని చేసి ఎన్నికల సమయానికి తిరిగి తాము కోరుకున్న జిల్లాకు వచ్చే అవకాశం ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 76 ఫ్యాక్షన్ గ్రామాలున్నాయి. ఎన్నికల సమయంలో గొడవలు జరిగేందుకు అవకాశమున్న సమస్యాత్మక గ్రామాలు 150 వరకు ఉన్నాయి. ఒక్క కర్నూలు జిల్లాలోనే 1,630 మంది రౌడీషీటర్లు ఉన్నారు. గోనెగండ్ల మండలం కున్నూరుకు చెందిన సిద్ధప్ప కోడుమూరులో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన సంగతి విదితమే. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో రాజకీయ వైరాలు పెరిగిపోయాయి. ఈసారి ఎన్నికల్లో ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పలు పోలీసు స్టేషన్లకు సమర్థులైన అధికారులను నియమించాల్సిన ఆవశ్యకత ఉంది. పోలీసు ఉన్నతాధికారులు సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వకుండా అధికార పార్టీ నేతలు సిఫారసు చేసిన అధికారులకు స్థానాలు కేటాయిస్తే వివాదాలు తలెత్తే అవకాశముంది.



అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులు దహనం

- నోటీసులకు భయపడేది లేదు - కార్మిక సంఘాల హెచ్చరిక

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులను దహనం చేశారు. గురువారం కర్నూలు నగరంలో అంగన్వాడీల సమ్మె 24వ రోజూ కొనసాగింది. అంగన్వాడీలు 5న విధులకు హాజరు కావాలని ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను ధర్నా చౌక్‌లో దహనం చేసి నిరసనను వ్యక్తం చేశారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, ఎఐటియుసి నగర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తోందని, బెదిరింపులకు దిగుతూ నిర్బంధాలను కొనసాగిస్తోందని విమర్శించారు. కొన్ని చోట్ల మహిళలని చూడకుండా పోలీసులు అతి దారుణంగా ప్రవర్తించారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో మహిళలను గుర్రాలతో తొక్కించి, లాఠీ చార్జీలు చేసి చివరకు జీతాలు పెంచిన చంద్రబాబు నాయుడును అంగన్వాడీలు పదేళ్ల పాటు అధికారానికి దూరం చేశారని గుర్తు చేశారు. ఈనెల 3న జరిగిన కలెక్టరేట్ల ముట్టడికి ఎన్ని నిర్బంధాలు, అరెస్టులు, గృహ నిర్బంధాలు చేసినా, అడుగడుగునా ఆటంకాలు ఎదురైనా అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించుకోవడానికి పెద్దఎత్తున కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 5వ తేదీలోపు విధులకు హాజరు కావాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీలను ఆదుకునేది పోయి, చేసిన వాగ్దానాన్ని మరిచిపోయిన ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకుని, వెంటనే యూనియన్ నాయకులతో చర్చించి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, విజయ్ యాదవ్, కిరణ్ కుమార్, మధు, సిఐటియు నగర నాయకులు కె.సుధాకరప్ప, ఎస్.మహ్మద్ రఫీ, కె.రామకృష్ణ, జి.ఏసు, ఎఐటియుసి నాయకులు రామాంజనేయులు, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు రేణుకమ్మ పాల్గొన్నారు

నోటీసులను దహనం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

తోపులాటలో స్పృహ తప్పిన అంగన్వాడీ

మద్దికెర : అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు ప్రయత్నించగా అంగన్వాడీలు ఆగ్రహించారు. ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని మద్దికెరలో అన్‌లోడ్ చేసేందుకు ప్రయత్నించగా సిఐటియు మండల కార్యదర్శి రాముడు, అంగన్వాడీలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు, రెవెన్యూ అధికారులకు, అంగన్వాడీలకు తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. అంగన్వాడీ టీచర్ శ్రీదేవి స్పృహ తప్పి పడిపోవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. 24 రోజులుగా తాము రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తమకు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి ఉందని, పోషకాహారం పంపిణీకి సహకరించాలని డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు అంగన్వాడీలకు విన్నవించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సరుకులను అన్‌లోడింగ్ చేసేది లేదని అధికారుల కు సిఐటియు నాయకులు, అంగన్వాడీలు తేల్చి చెప్పా రు. డిప్యూటీ తహశీల్దార్ స్వయంగా పోషకాహార సంచిని తానే ఎత్తుకొని పంపిణీ చేసేందుకు ప్రయత్నించగా సిఐటియు నాయకులు, అంగన్వాడీలు అడ్డుకున్నారు. అంగన్వాడీలు, సిఐటియు నాయకులు గట్టిగా పట్టు పట్టడంతో సరుకులను దిగుమతి చేయకుండానే అధికారులు వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మద్దికెరలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి

సామాజిక సాధికార యాత్ర విజయవంతం

బస్సు యాత్రలో చెన్నమ్మ సర్కిల్‌కు వస్తున్న డిప్యూటీ సిఎం, ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు

- పాణ్యం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్ర

- డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్ హాజరు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్‌లో చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతమైంది. గురువారం పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో పాణ్యం ఎమ్మెల్యే, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార యాత్ర విజయవంతమైంది. ప్రతి కార్యకర్తకూ ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని, దానికోసం ఎంతవరికైనా వెళ్తానని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ర్యాలీలో యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బైక్ డ్రైవ్ చేస్తూ యువతను ఉత్తేజపరిచారు. డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, ఎంపీలు మద్దెల గురుమూర్తి, గోరంట్ల మాధవ్, డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, డాక్టర్ సుధాకర్ బాబు, నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి హాజరయ్యారు. ముందుగా కెఎస్ఆర్ కన్వెన్షన్ (హ్యాంగౌట్) నుంచి బస్సులో రోడ్ షోగా వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు పూలమాలలతో సన్మానిస్తూ వందలాది బైక్‌లు, ఆటోలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సామాజిక న్యాయం గురించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న ప్రేమను, వారికి చేస్తున్న మంచిని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ నాయకునికి, కార్యకర్తకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

- 16వ రోజూ ఎస్ఎస్ ఉద్యోగుల నిరసన దీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లా విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. గురువారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్‌లో నిరసన దీక్షలు 16వ రోజూ కొనసాగాయి. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు ఎం.చంద్ర శేఖర్ రాజు, కార్యదర్శి రంగన్న మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేదాకా ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వివిధ కార్యక్రమాల నిర్వహణ పరిస్థితులపై చర్చించారు. ఉద్యోగులందరూ తమ హక్కుల సాధనకు పోరాడాలని కోరారు. జిల్లా నాయకులు రఫీ, రమణ, వెంకట్ రాముడు, మధు మోహన్, భాస్కర్, సాయిబేష్, నాగరత్నమ్మ, శాంతిరాజు, రాజారావు, సత్యమ్మ, శాంతి, చిట్టెమ్మ పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

దళితపేట రోడ్డు నిర్మాణం పట్ల వివక్ష ఇంకెన్నాళ్లు..?

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

దళితపేట రోడ్డు నిర్మాణం పట్ల వివక్షత ఇంకెన్నాళ్లు కొనసాగుతుందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామ సచివాలయం-2 ముందు దళితపేటలో రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని కోరుతూ కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అబ్దుల్లా మాట్లాడారు. ఊరంతా రోడ్డున్నా దళితపేటలో మాత్రమే రోడ్డు లేక గుంతల మయంగా ఉందని, వర్షం వస్తే నడవలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఏడాదికాలంగా అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నా పరిష్కారం చూపడం లేదన్నారు. కాలనీవాసుల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అక్టోబర్ 11న ఎమ్మెల్యే, ఎంపిపి, సర్పంచితో పాటు గ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు సైతం దళితపేట రోడ్డు, మురుగు కాలువ, సమస్యపై దళిత మహిళలు విన్నవించారని తెలియజేశారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు మూడు నెలలు పూర్తయినా గుర్తుండకపోవడం దారుణమని తెలిపారు. వెంటనే స్పందించి రోడ్డు, మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. విక్రమ్, చెన్నయ్య, సతీష్, అంజి, శీను, రాముతో పాటు మరో 20 మంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆనంద్‌బాబు

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తదితరులు

జగనన్న మరోసారి సిఎం చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పత్తికొండ

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జగనన్నను ప్రజలు మరోసారి సిఎం చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించి కొత్త ఒరవడి తీసుకువచ్చిన ఘనత సీఎం జగనన్నకు దక్కిందని తెలిపారు. గురువారం పత్తికొండ టిటిడి కళ్యాణ ఫంక్షన్ హాల్‌లో రూ.3 వేలకు పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పచ్చ కండువాలు కప్పుకున్న వారికే పథకాలు ఇచ్చి అసలైన పేదలు, లబ్ధిదారుల కడుపు కొట్టేవారని చెప్పారు. గత ప్రభుత్వాల పాలనలో పత్తికొండ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని, తన హయాంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని రాబోయే ఎన్నికల్లో ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ దాసు, వైస్ ఎంపీపీ బలరాం, సర్పంచ్ కొమ్ము దీపిక, జెడ్పీటీసీ ఉరుకుందమ్మ, మండల కన్వీనర్ కారం నాగరాజు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు టిఎండి హుస్సేన్, ఎంపీడీవో కవిత, మాజీ సర్పంచ్ సోమశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి పురస్కారానికి 'స్వయంప్రభ'

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

తెలంగాణ అక్షర సూరీడు, ప్రసిద్ధకవి అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి పురస్కారానికి ఆదోనికి చెందిన జంగం స్వయంప్రభ ఎంపికయ్యారు. సాహితీ కళావేదిక జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఈ నెల 12న ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని 11వ తేదీన రాష్ట్రస్థాయి పురస్కారాలు అందించనున్నారు. ఈ పురస్కారాలకు ఆదోనికి చెందిన కవయిత్రి జంగం స్వయంప్రభ, కరీంనగర్‌కు చెందిన వాణిశ్రీ, మెట్‌పల్లికి చెందిన శరత్చంద్ర, హైదరాబాద్‌కు చెందిన సురేందర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం సాహితీ కళావేదిక వారు నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయి పురస్కారానికి స్వయంప్రభ ఎంపిక కావడం పట్ల సాహితీస్రవంతి జిల్లా గౌరవాధ్యక్షులు యంపి బసవరాజు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆవుల బసప్ప, చక్రపాణియాదవ్‌లు హర్షం ప్రకటించారు.

జిల్లా పరిషత్ ప్రతిష్ట పెంచేందుకు కృషి

- ఉమ్మడి జిల్లాలో తాగు నీటికి జెజెఎం కింద రూ. 830 కోట్ల పనులు

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

ఉమ్మడి జిల్లా పరిషత్ పేరుప్రతిష్టలు పెంచేందుకు మరింత కృషి చేస్తానని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని సిఇఒ నాసరరెడ్డి, అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు, సిబ్బందికి, పత్రిక విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ప్రముఖమైనదని, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మద్దూర్ సుబ్బారెడ్డి, కెఇ కృష్ణమూర్తి లాంటి వారు ఈ స్థానం నుండి గొప్ప స్థానాలకు వెళ్లారని, అలాంటి చైర్మన్ పదవి తనకు ఇచ్చిన ముఖ్యమంత్రికి ఎప్పటికి రుణపడి ఉంటానని అన్నారు. ఉమ్మడి జిల్లాలో తాగు నీటి కష్టాలు తీర్చడానికి సెంట్రల్, స్టేట్ ద్వారా జలజీవన్ మిషన్ ద్వారా 830 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయనరి తెలిపారు. జడ్‌పి సాధారణ నిధుల నుండి ఈ రెండు సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో షెడ్యూల్డు తెగల ఆవాసాలలో, అంగన్వాడి కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన తదితర వాటికి సంబంధించి రూ.847.18 లక్షల అంచనా విలువతో 183 పనులు చేపట్టి, రూ.5,93,98,603 వ్యయంతో 131 పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రూ. 216.05 లక్షల అంచనాతో 52 పనులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. ఇంకా మరెన్నో అభివద్ధి పనులు ఈ రెండు సంవత్సరాల కాలంలో చేశామన్నారు.

కేక్ కట్ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

మాట్లాడుతున్న టీ అండ్ పి హెడ్ జయకర్ జాన్సన్

అశోకాలో 'కోడ్ క్వీన్-2024 హ్యాకథాన్'

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో గురువారం ఇంజనీరింగ్ విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా కోడ్ క్వీన్-2024 పేరుతో హ్యాకథాన్ కార్యమ్రాన్ని నిర్వహించారు. అశోకా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హ్యాకథాన్ కార్యక్రమంలో విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోకా టి అండ్ పి హెడ్ జయకర్ జాన్సన్ మాట్లాడుతూ కోడ్ క్వీన్-2024 వంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం వలన స్టుడెంట్స్ అన్ని విధాలా పోటీలకు సంసిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ హ్యాకథాన్‌నందు ప్రతిభ కనబరిచిన టాప్-3 స్టుడెంట్స్‌కి అశోకా కాలేజ్ మేనేజ్మెంట్ వారు ప్రైజెస్, క్యాష్ రివార్డ్స్ అందజేస్తారని చెప్పారు. ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహిస్తున్న అశోకా కాలేజ్ మేనేజ్మెంట్‌కి వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినులు మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం వలన స్టుడెంట్స్‌కు ఉన్నత స్థాయి పోటీలలో రాణించడానికి, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు

- రైతు సంఘం ఆధ్వర్యంలో మీటర్లను ధ్వంసం చేసిన రైతులు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో రైతుల అనుమతి లేకుండా బుధవారం రాత్రి వ్యవసాయ పంపు సెట్లకు అధికారులు మీటర్లు బిగించారు. విషయం తెలిసి గురువారం పొలాలకు వెళ్లిన రైతులు, రైతు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ పొలాల్లో బిగించిన మీటర్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి కె.మధు మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయం చేయడానికి రైతులు అనేక రకాల అవస్థలు పడుతున్నారని, వర్షాలు లేక, పండిన పంటలకు ధరలు లేక అప్పుల పాలవుతున్నారని చెప్పారు. కరువుతో అల్లాడిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చలించకుండా మోటార్లకు మీటర్లు బిగించడం దుర్మార్గమని అన్నారు. మోటర్లకు మీటర్లు బిగిస్తే రైతుల మెడకు ఉరితాళ్లు అవుతాయని, కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని ఉప సంహరించుకోవాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం రైతులు చెబుతారని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ వారికి ఫోన్ చేసి పిలిపించారు. మీటర్లు బిగించే విధానం సరైనది కాదని రైతులు అన్నారు. రాబోయే కాలంలో కూడా మీటర్లు బిగించవద్దని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శేఖర్, రాజు, రైతులు చిన్న రాముడు, గొల్ల రాముడు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

మీటర్ల వద్ద నిరసన తెలుపుతున్న రైతులు, నాయకులు

మీటర్లను ధ్వంసం చేస్తున్న రైతులు

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి : సిఐటియు

- 24వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

- వెల్దుర్తిలో ఉరి వేసుకుని నిరసన

ప్రజాశక్తి - పత్తికొండ

అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 24వ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు న్యాయవాది జి కాశీ విశ్వనాథ్, మద్దికేర మండల కార్యదర్శి డి రాముడు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ, పద్మజ ,షాజహాన్, స్వర్ణలత, జ్యోతి, సుంకులమ్మ, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. **వెల్దుర్తి :** తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా చెట్టు కొమ్మలకు చీరలతో ఉరి వేసుకొని నిరసన తెలియజేశారు. స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్ చాందిని, ఈదమ్మ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ మద్దిలేటమ్మ, లక్ష్మేశ్వరమ్మ, మహబూబి, షబానా, సుకన్య, వరలక్ష్మి, శిరీష, సుజాత, రేణుక, విజయలక్ష్మి, పుష్పావతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు **తుగ్గలి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే బాలామతం సరుకులను మండల పరిధిలోని జొన్నగిరిలో కేంద్రం వద్ద వాహనం నుండి దింపుతుండగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో అంగన్వాడీలు అడ్డుకున్నారు. అంగన్వాడీల సమస్యలు పరిస్కారమయ్యే వరకు ఎలాంటి కార్యకలాపాలు చేయరాదన్నారు. బలవంతంగా అంగన్వాడీ సెంటర్‌లో పంపిణి చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఉరి వేసుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

బంకుల అక్రమ ఏర్పాటుపై అధికారులు ఆరా

ప్రజాశక్తి - సి బెళగల్

బెళగల్‌లోని హైస్కూల్ ప్రహరీ ముందు అక్రమంగా ఏర్పాటు చేస్తున్న బంకులపై తహసీల్దార్ శేషఫణి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, విఆర్ఓ నాగమ్మ, సర్పంచు పాండురంగన్న, కార్యదర్శి నాగరాజులు గురువారం ఆరా తీశారు. స్కూల్‌కు వెళ్ళేటప్పుడు ఇక్కడి బంకుల వద్ద ఆకతాయిలు చక్కర్లు కొట్టేందుకు వీలుగా ఉందని, బంకులను తక్షణమే తీసివేయాలని అధికారులు హెచ్చరించారు. అలాగే పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా భారీగా ఏర్పాట్లు చేసుకోవడం తగదని హెచ్చరించి, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులపై ఆరా తీస్తున్న అధికారులు

వైసిపితోనే ప్రజా శ్రేయస్సు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - ఆదోని

కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదన్

పేదల కష్టాల్లో నుంచి పుట్టిన వైసిపి ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా తెలిపారు. గురువారం ఆదోనిలోని 42వ వార్డు హనుమాన్ నగర్‌లో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకిచ్చిన హామీ మేరకు 98 శాతం సంక్షేమ పథకాలు అమలు చేసి, పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వాలు తొమ్మిదేళ్లలో చేయలేని అభివృద్ధి కేవలం నాలుగున్నర ఏళ్లలోనే చేసి చూపించారన్నారు. జగన్మోహన్ రెడ్డిని 2024లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి గెలిపించుకుంటే ఆదోని మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వార్డు కన్వీనర్ సీనా, కృష్ణారెడ్డి, అశోక్, ఈరన్న, కరీం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బుర్రకథ చెబుతూ...
అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీతాలు పెంచాలని సమ్మె నేపథ్యంలో గురువారం ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుర్రకథ ప్రదర్శనతో నిరసన చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకులు వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తిప్పన్న, మహానందరెడ్డి, రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్ మాట్లాడారు. ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి జగన్, మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలన్నారు. అంగన్వాడీలు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రజ్యాంా, శారద, ఈరమ్మ పాల్గొన్నారు. **ఆస్పరి**లో అంగన్వాడీల నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆశావర్కర్స్ యూనియన్ మద్దతు తెలిపింది. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరమ్మ మాట్లాడుతూ... అంగన్వాడీల సమ్మెకు తమ మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడీ ఉద్యమ నిధికి ఆశావర్కర్స్ యూనియన్ మండల కమిటీ రూ.2 వేల విరాళం ఇచ్చింది. సిఐటియు మండల అధ్యక్షులు రామాంజినేయులు, హనుమంతు, రంగస్వామి, ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాధ, కార్యదర్శి లక్ష్మీ, ఆశాలు మహేశ్వరి, రాజేశ్వరి, దస్తగిరమ్మ పాల్గొన్నారు. **ఆలూరు**లో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని 24వ రోజు సమ్మె కొనసాగించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణ స్వామి, నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయశ్రీ, భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా కార్యదర్శులు రాముడు, తిమ్మగురుడు, ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి గోవర్ధనమ్మ, నీరజ, శైలజ, నాగేశ్వరమ్మ, నాగ శిరోమణి మాట్లాడారు. **మంత్రాలయం**లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న ప్రాజెక్టు కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, లావణ్య, ఫాతిమా, ద్రాక్షాయని, సుజాత పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న మహానంద రెడ్డి

ఆలూరులో మాట్లాడుతున్న నారాయణస్వామి

'బాబు ష్యూరిటీ'తోనే ప్రజలకు గ్యారెంటీ

- టిడిపి ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రజలతో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ష్యూరిటీతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ వస్తుందని టిడిపి ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే అందించే పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, నాయకులు బాబూరావు, సోమన్న, మీసేవా ఆంజనేయులు, నరసన్న పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే సతీమణి జయమ్మ

ప్రజాశక్తి - కౌతాళం

ప్రజలతో మాట్లాడుతున్న జయమ్మ

రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ, వైసిపి నాయకులు రవీంద్రారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మాబుసాబ్ తెలిపారు. గురువారం మండలంలోని బదినేహాలు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం కష్టపడి పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ప్రసన్న గౌడ్, నర్సారెడ్డి, సూర్యనారాయణ, మౌలా సాబ్ పాల్గొన్నారు.

టిడిపి అధికారంలో వస్తే న్యాయం చేస్తాం

- టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి అధికారంలో వస్తే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు, రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కౌతాళంలో సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరితే ప్రభుత్వం నిద్రావస్థలో ఉందన్నారు. ఈ నిద్రపోతున్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమ్మెకు మద్దతు పలికినందుకు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, అంగన్వాడీ యూనియన్ ఉపాధ్యక్షులు విజయలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి నాయకులు దేశాయి నరసింహమూర్తి, నీలకంఠ రెడ్డి, కోసిగి మండల నాయకులు రామిరెడ్డి, జనసేన నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఉల్లిగయ్య

పెద్దకడబూరులో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

9, 10న పోరుబాట నిరసన దీక్ష

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈనెల 9, 10న విజయవాడలో చేపట్టే పోరుబాట నిరసన దీక్షను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, రంగన్న కోరారు. గురువారం సీనియర్ నాయకులు కాశయ్య అధ్యక్షతన ఎంఇఒ రాజేంద్ర ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి చేతుల మీదుగా యుటిఫ్ నూతన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి నెలా 1న ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.18,090 కోట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఇఒ మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమం కోసం యుటిఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మండల నాయకులు ఖలీల్, అల్లెన్న, జయపాల్, రామాంజినేయులు, ఆదెప్ప, మోదీన్ బాష పాల్గొన్నారు. **పెద్దకడబూరు** ఎంఆర్‌సి భవనంలో ఎంఇఒలు సువర్ణల సునియం, రామ్మూర్తి ఆధ్వర్యంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యుటిఎఫ్ నాయకులు కౌలన్న, లింగన్న, రాఘవేంద్ర, ప్రశాంత్, భూపాల్, శివకుమార్ మాట్లాడారు. నాయకులు నాగరాజు, శేఖన్న, శంకర్ నాయక్, రాజేష్, మల్లికార్జున, అశోక్, బసవరాజు, నాగేష్, విక్టోరియమ్మ, సువర్ణ జోషి, సునీత, చంద్రకళ, సుశీల, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు బీవీ అడ్డా : మాధవరావు

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరు డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి అడ్డా అని, వచ్చే 2024 ఎన్నికల్లో వైసిపి నుంచి ఎవరు పోటీలో నిలబడినా బీవీని ప్రజలందరూ భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయి తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేనేతపురి ఎమ్మిగనూరు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి కృషి అని తెలిపారు. ఆయన కుమారుడు బీవీ.జయనాగేశ్వర రెడ్డి కూడా ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తాలూకా మొత్తాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాజులదిన్నె ప్రాజెక్ట్ నుంచి వివిధ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు రూ.150 కోట్లు మంజూరు చేయించిన ఘనత బీవీజేదేనని తెలిపారు. బీవీ.మోహన్ రెడ్డి కలలు కన్న గురురాఘవేంద్ర ప్రాజెక్టును ఏర్పాటు చేసి, సాగునీరు అందించేందుకు దాదాపు రూ.1900 కోట్లను కుడి కాలువ నిర్మాణానికి మంజూరు చేయించిన ఘనత బీవీజేకే దక్కిందన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మరోసారి బీవీ.జయ నాగేశ్వర రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న మాధవ్ రావు దేశాయి

రబీ పంటలకు సాగునీరందించాలి

- రైతుసంఘం జిల్లా నాయకులు పరమేష్

ప్రజాశక్తి - పెద్దకడబూరు

రబీ పంటలకు పులికనుమ నుంచి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు పరమేష్ కోరారు. గురువారం రైతుసంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా నాయకులు పరమేష్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సాగునీరందక పోవడంతో రైతులు నష్టపోయారని తెలిపారు. ఎల్ఎల్‌సి నుంచి డిసెంబరు 25 నాటికి సాగునీరు బంద్ కావడంతో రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని చెప్పారు. రబీ సీజన్‌లో కూడా సాగునీరందించక పోవడంతో రైతులు మరింత నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పులికనుమ ప్రాజెక్టులో సాగునీరు పుష్కలంగా ఉందని, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి ఆఖరి వరకు సాగునీరు అందించి మిరప, మొక్కజొన్న, ఉల్లి, వేరుశనగ పంటలను కాపాడాలని కోరారు. రైతుసంఘం నాయకులు హనుమంతు, ఓబులేసు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా గంధోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీజగద్గురు ఖాదర్ లింగస్వామి 10వ పీఠాధిపతి సయ్యద్ సాహెబ్ పీర్ హుసేని చిస్తీ గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక దర్గా నుంచి గంధం ఊరేగింపుగా కర్ణాటకలోని కురుగోడులో వెలిసిన సయ్యద్ సాహెబ్ పీర్ (ఖాదర్ లింగ తాత) దర్గాకు మున్నా పాషా సాహెబ్ భక్తులు శిష్యుల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. అక్కడ గంధోత్సవం అనంతరం శుక్రవారం ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

వైసిపి మునిగిపోయే నావా : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

వైసిపి త్వరలో మునిగిపోయే నావా అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా పట్టణంలోని 10, 14వ వార్డుల్లో పర్యటించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తాలూకా మైనార్టీ అధ్యక్షులు తురేగల్ నజీర్ అహ్మద్, నాయకులు బందే నవాజ్ పాల్గొన్నారు.

సచివాలయం, విలేజ్ క్లినిక్‌తో సేవలు

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి పాలనలో సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామాల్లో ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని, సంత మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజక వర్గ ప్రజలే తమ దేవుళ్లని, ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి జీవితం అంకితం చేస్తామని తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి 'ఒక్కసారి అవకాశం ఇవ్వండి' అంటూ హామీలతో ఇంటింటికి తిరిగుతున్నారని, ఆయన మాటలకు మోస పోవద్దని తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి జి.వెంకటేష్, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, నాయకులు శివకుమార్, జనార్ధన్ రెడ్డి, వికెసి.రఘు, బొంబాయి శివ, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, హౌసింగ్ డిఇ లాల్ కృష్ణయ్య, ఎపిఒ తిమ్మారెడ్డి, ఎపిఎం జయశ్రీ, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

చేసింది గోరంత.. ప్రచారం కొండంత...

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో గోరంత చేసి కొండంత చెప్పుకుంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక శ్రీపంకజా ప్యారడైజ్‌లో హామీలు అమలు విఫలంపై ప్రచురించిన బుక్ లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో 85 శాతం విఫలం చెందారని, పాలనలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఉపాధి, ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తానని చేయలేదని, ప్రస్తుతం ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వక ఇబ్బందులు పెట్టడం బాధాకరమని తెలిపారు. మద్యపాన నిషేధమని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, 45 ఏళ్లు నిండిన మహిళలకు పింఛన్లు, సన్న బియ్యం ఇస్తామని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీఇచ్చారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, నిధుల లేక ఉత్తుత్తి కార్పొరేషన్లు పెట్టి అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. పోలవరం పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని, రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను మోసం చేశారని తెలిపారు. ఇచ్చిన 730 హామీల్లో కేవలం 15 శాతం మాత్రమే అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక ఆర్‌డిఎస్‌కు టిడిపి ప్రభుత్వం నిధులు తెచ్చినా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పూర్తి చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రానున్న ఎన్నికల్లో అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తాగు, సాగునీరందించి సస్యశ్యామలం చేసి వలసలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, ఎంపిటిసి నక్కి వెంకటేష్, నాయకులు విజయ రామిరెడ్డి, హండే హనుమంతు, గబ్బూరు చిన్న భీమ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఏబు, మేకల నరసింహ పాల్గొన్నారు.


బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న తిక్కారెడ్డి

7వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించండి

- సంచాయతీ సెక్రటరీకి సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలోని 7వ వార్డు పత్తికొండ రోడ్డు బీసీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు డిమాండ్ చేశారు. గురువారం ఆస్పరి సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ జంప్ల నాయక్‌కు కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీలో గత కొంత కాలంగా తాగునీరు రావడం లేదని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. పంచాయితీ అధికారులు పట్టీపట్టినట్లుగా వ్యవరిస్తున్నారన్నారు. ఈఏడాది నీటి ఎద్దడి అధికంగా ఉంటుందని, మండల అధికారులు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ సెక్రటరీ స్పందించి బీసీ కాలనీలో ఉన్న ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ ట్యాంకర్లతో తాగునీరు అందించాలని కోరారు. మండల నాయకులు రంగస్వామి, రామాంజినేయులు, రవి, మురళీ, ఐద్వా నాయకులు మహేశ్వరి, శాంతి, లక్ష్మీ పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

- మోకాళ్లపై నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పంపు హౌస్ దగ్గర మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ మాట్లాడారు. ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. **ఎమ్మిగనూరు**లో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పదో రోజుకు చేరింది. సమ్మె శిబిరం నుంచి కార్మికులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శివ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు రిక్రియేషన్ క్లబ్ ముందు ఉన్న రోడ్డుపైనే కార్మికులు భోజనం చేసి నిరసన తెలిపారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా నాయకులు బి.రాముడు, జి.రంగన్న, ప్రసాద్ మాట్లాడారు. ఈ సమ్మెకు మున్సిపల్ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఎఐటియుసి తాలూకా ఉపాధ్యక్షులు విజయేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, వీరేష్, లక్ష్మన్న, కృష్ణప్ప, మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఇస్మాయిల్, కేశన్న, మల్లికార్జున, రవి, పల్లవి రాజు, మున్సిపల్ యూనియన్ (ఐఎఫ్‌టియు) నాయకులు ప్రతాప్, కిరణ్, రాజేష్, దేవిపుత్ర, జిలాన్ బాష పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో రోడ్డుపై భోజనాలు చేస్తున్న కార్మికులు

తూతూమంత్రంగా గ్రామసభలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామసభకు హాజరైన ప్రజలు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన గ్రామసభలు తూతూ మంత్రంగానే కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని పెద్దహరివాణం, బలాదూర్, బసాపురం, చాగి, చిన్నపెండేకల్, దొడ్డనకేరి, జాలమంచి, మాంత్రికి, నాగలాపురం, పెద్దపెండేకల్, సాదాపురం, సంతేకుడ్లూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. సభల నిర్వహణలో అధికారులకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోగా గతంలో ఇచ్చిన దరఖాస్తులకు సైతం మోక్షం లేని ఈ సభలు ఎందుకని నిలదీశారు. అధికారులు గ్రామ సభలకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. కొన్నిచోట్ల ప్రజలు వారిని ఘెరావ్ చేయగా, మరికొన్ని గ్రామాల్లో నిర్వహించిన సభలకు అధికారులు కావాలనే వెళ్లలేదు. ఈ సభలకు టెంట్లు, మైక్ ఇలా భారీగా హంగామా చేసినా స్థానికులు పెద్దగా హాజరు కాకపోవడంతో ప్రజాధనం వృథా అయింది.

బీసీల కోసం ప్రత్యేక చట్టం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బీసీల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తున్నారని టిడిపి ఆదోని మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. గురువారం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన 'జయహో బీసీ' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీసీల కోసం 40 రోజుల ప్రణాళిక చంద్రబాబు రూపొందించారన్నారు. జయహో బీసీ లక్ష్యాలను లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేలా టిడిపి ప్రణాళిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని నమ్మిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని చెప్పారు. టిడిపి హయాంలో బీసీలకు జరిగిన మంచి, వైసిపి పాలనలో బీసీలు ఏం కోల్పోయారన్న విషయాలను సదస్సు ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఈరన్న, వడ్డెమాన్ గోపాల్, వీరేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** నుంచి 'జయహో బీసీ' టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ పార్లపల్లె మల్లికార్జున, కర్నూలు పార్లమెంటు కురవ సాధికారిక కమిటీ సభ్యులు కెటి.వెంకటేష్, కులమాల కురువ రాముడు, బీసీ సాధికార కమిటీ నాయకులు కలగొట్ల శంకర్ గౌడ్, దామ నరసింహ, మిన్నప్ప, విజయ్, కటారి రాజేందర్, వసంత రాజు పాల్గొన్నారు.

అమరావతిలో బీసీ నాయకులతో ఉన్న గుడిసె ఆది కృష్ణమ్మ

ఎమ్మిగనూరు : పార్లపల్లి మల్లికార్జున, కెటి.వెంకటేశులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైసిపి రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

పాటో : ప్రజలతో మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్దకడబూరులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న నవరత్నాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ ప్రభాకర్, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, నాయకులు రవిచంద్రారెడ్డి, నవీన్ రెడ్డి, విజయేంద్ర రెడ్డి, బ్రహ్మయ్య, శివరామిరెడ్డి, సర్పంచి రామాంజనేయులు, ముక్కరన్న, అర్లప్ప పాల్గొన్నారు.

షర్మిల చేరిక శుభ పరిణామం

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వైఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమనే నమ్మకంతోనే షర్మిల కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. షర్మిల రాకతో కాంగ్రెస్ రాష్ట్రంలో బలోపేతం అవుతుందన్నారు. తండ్రి ఆశయాలను తనయుడు నిలబెట్టకపోయినా కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల నిలబెడతారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి, వైసిపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. నాయకులు మారుతీరావు, సాయినాథ్, దేవిశెట్టి వీరేష్, సుంకన్న, శ్రీనిత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

యువ నాయకత్వాన్ని ఆదరించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి, నియోజకవర్గ సమన్వయకర్తగా మాచాని వెంకటేష్

- నూతన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - గోనెగండ్ల

నియోజకవర్గ నూతన సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థిగా మాచాని వెంకటేష్‌తో పాటు ప్రజలకు, వైసిపి కార్యకర్తలకు అందుబాటులో ఉండే తన కుమారుడు జగన్మోహన్ రెడ్డితో కూడిన నూతన యువ నాయకత్వాన్ని ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదరించి సహకరించాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కోరారు. గురువారం గోనెగండ్లలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో పెంచిన నూతన పింఛన్ల పంపిణీకి నియోజకవర్గ నూతన సమన్వయకర్త మాచాని వెంకటేష్‌తో కలిసి హాజరై పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ తనకు వయోభారం వల్ల, బీసీలకు ఇవ్వాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు మాచాని వెంకటేష్ పేరును ప్రతిపాదించి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమింపజేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు పింఛన్లను క్రమంగా పెంచుతూ నేడు రూ.3 వేల పింఛను అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలో గతంలో 9,415 సామాజిక పింఛన్లు ఉండేవని, ప్రస్తుతం నూతనంగా 170 మందికి పింఛన్లు మంజూరు చేశామని చెప్పారు. ఎంపిపి నసురుద్దీన్, సింగిల్ విండో తిరుమలరెడ్డి, వైసిపి యూత్ అధ్యక్షులు బందే నవాజ్, వైస్ ఎంపిపి వెంకట్రామిరెడ్డి, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఇఒఆర్‌డి నగేష్, పంచాయతీ కార్యదర్శులు సతీష్, వెంకటేష్, వైసిపి నాయకులు మహేశ్వరరెడ్డి, రాముడు, గాజులదిన్నె సర్పంచి వెంకటేశ్వర రెడ్డి, కులమాల మాజీ సర్పంచి శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఆదోని** మున్సిపల్ మైదానంలో పట్టణంలోని ఆయా వార్డుల ప్రజలకు ఆసరా పింఛన్లను మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత అధ్యక్షతన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎంఎంజి. గౌస్, నరసింహులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ పాల్గొన్నారు. **హోళగుంద**లోని వ్యవసాయ సమావేశ మందిరంలో పింఛన్ల పంపిణీ చేపట్టారు. వైసిపి తాలూకా బాధ్యులు నారాయణస్వామి, తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎంపిడిఒ సుహాసిని, ఇఒఆర్‌డి చంద్రమౌళీశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో మాచాని వెంకటేష్‌ను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే


హోళగుందలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

IN THE COURT OF THE IIND ADDL DISTRICT JUDGE KURNOOL AT ADONI
A.S. No.6/2023.

Between:-
Smt. Jamaruth Begum. ...Appellant
Versus
J.Mohammed Hussain and 8 others, ...Respondents

NOTICE TO RESPONDENT NO.8

To,
R-8 Janda Hassian Basha, S/o. Janda Hussain Sab, Muslim, Cultivator, aged about 65 years, R/o. Peddathumbalam Village, Adoni Mandalam, Kurnool District

Whereas the above named appellant fled the above case is for Permanent Injunction suit. You are hereby order to take notice and appear before this court at 10.30 A.M. on 23/01/2024 in person or through advocate and file your objections if any. Else you will be set exparte and the above appeal will be decided in your absence.

//By Order of the Court//
Sri Y. RAMI REDDY,
Srl. M. SHAIKSHAVALI,
Advocate for appellant, Adoni.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : #9-123-2, ఫస్ట్‌ఫ్లోర్, కొత్తపేట, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, డోన్, కర్నూలు జిల్లా.
- # 3510-1-6, ఫస్ట్‌ఫ్లోర్, ఆదోని బైపాస్‌రోడ్, తిప్పన్నగౌడ్ కాంప్లెక్స్, ఎమ్మిగనూరు.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-01-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 942.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 80088 12798

చెంచుల అభివృద్ధికి ఆదివాసి న్యాయ మహా అభియాన్

మిగతా 6వ పేజీలో...

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు

ప్రభుత్వానివి ఉత్తుత్తి జిఒలు

- సమస్యలు పరిష్కరించామని విడుదల చేసిన జీవో కాపీలను దహనం చేసిన అంగన్వాడీలు
- భిక్షాటన, దున్నపోతుకు వినతులతో నిరసనలు
- 24వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీల 20 రకాల సమస్యలు పరిష్కరించామని ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు దహనం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు ఉతుత్తవని, అంగన్వాడీలు కోరుతున్న ప్రధాన సమస్యలను పరిష్కరించలేదని అంగన్వాడీలు పేర్కొన్నారు. గురువారం నంద్యాల జిల్లా జిల్లా కేంద్రంలో అంగన్వాడీలు జీవో కాపీలను దహనం చేసి, అనంతరం భిక్షాటన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన జీవో కాపీల దహనంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. మద్దులు, పట్టణ అధ్యక్షులు డి. లక్ష్మణ్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగ రాణి, ప్రాజెక్ట్ కార్యదర్శి సునీతలు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై తీవ్రంగా మండి పడ్డారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని తేలిపోయిందాన్నారు. అంగన్వాడీల కు సంబందించిన 20 రకాల సమస్యలు పరిష్కరించినట్లు ప్రభుత్వం తప్పుడు జీవో తెచ్చి అంగన్వాడీలను మోసం చేస్తుందన్నారు. పదవి విరమణ పొందిన తరువాత ఇచ్చే బెన్ఫిట్స్ను రూ.5 లక్షలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలన్నారు. యాప్ల పేరుతో పని ఒత్తిడి పెంచడం తగ్గించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉన్న సమస్యలు పరిష్కరించమంటే లేని సమస్యలు తెస్తూ వయోపరిమితి పెంచడం సరైనది కాదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెక్టార్ నాయకురాళ్లు ప్రసన్న ,సరస్వతి ,నీలిమ లలితమ్మ , సునీత , వరలక్ష్మి, ,సారమ్మ, సావిత్రీ, అరుణ, రత్నమ్మతదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచర్ల పట్టణంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. వెల్దుర్తి రోడ్డులోని కొలుముల పల్లె ట్యాంకు దగ్గర దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జిశేబారాణి, సిఐటియు జిల్లా నాయకులు వై ఎల్లయ్య వైబి వెంకటేశ్వర్లు, నాయకులు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ కే నాగలక్ష్మి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి:** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరవధికంగా నిరసన దీక్షలు 24వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు బైఠాయించి చెవులు, మూతి, కళ్ళను మూసుకొని నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు నేను ఉన్నాను, నేను విన్నాను, నేను చూశాను అని చెప్పి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరు స్తానని జాప్యం చేస్తున్నారన్నారు. అధికారం అప్పగించడం నిజంగా తాము చేసిన తప్పా అంటూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు పద్మావతి సంజీవమ్మ, నాగమణి, వై పద్మావతి టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, ఏఐటీయూసీ నాయకులు,చంద్రకళ, మండల నాయకురాలు వహీదా పాల్గొన్నారు. **రుద్రవరం :** స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు మనోజ, పద్మావతి, రాజ్యలక్ష్మి, బీబీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. **మహానందిలో** తహసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ట్రాన్స్ జెండర్ల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అంగన్వాడీలు పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన కోరికలు అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి పాల్గొన్నారు. మిగతా 6వ పేజీలో...

కొత్తపల్లి : మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్

నంద్యాల కలెక్టరేట్ : జిఒలను దహనం చేస్తున్న అంగన్వాడీలు

పోలీస్ శాఖలో బదిలీలు

- ఎన్నికల నేపథ్యంలో సిద్ధం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

త్వరలో సార్వ త్రిక ఎన్నికలు జరగనున్న నేప థ్యంలో పోలీస్ శాఖ బదిలీలకు సన్నద్ధమవుతోంది. మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న పోలీస్ అధికారులకు స్థాన చలనం కలిగిం చనున్నారు. ఎస్సైలు మరో సబ్ డివిజను, సీఐ స్థాయి మొదలు కొని అదనపు ఎస్పీ స్థాయి అధికా రులు మరో జిల్లాకు బదిలీ కాను న్నారు. ఎన్నికల బదిలీ ప్రక్రియపై కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్ ఇటీవల నాలుగు జిల్లాల ఎస్పీలతో సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. మూడేళ్లు పూర్తి చేసుకున్న సీఐ, ఎస్సైలను బదిలీ చేయడంతోపాటు గత ఎన్ని కల్లో ఆరోపణలు ఎదుర్కొన్న పోలీస్ అధికారులను లూప్లైన్ స్థానాలకు పంపనున్నారు. డిప్యుటే షన్లపై వేర్వేరు పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీస్ సిబ్బందిని మాతస్టేషన్లకు పంపనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8 సబ్ డివిజన్లలో 20 సర్కిళ్లు, 86 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఇందులో లా అండ్ఆర్డర్ పోలీస్ స్టేషన్లు 82 ఉన్నాయి. మొత్తం 40 మంది సీఐలు, 90 మంది ఎస్సైలు ఉన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో నంద్యాల జిల్లాకు చెందిన పోలీసు అధికారులంతా కర్నూలు జిల్లాలో పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే పలువురు సీఐలు ఎన్నికల నిబంధనలను దష్టిలో ఉంచుకుని బదిలీ చేయించుకుని వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 మంది సీఐలు, 46 మంది ఎస్సైలకు స్థాన చలనం కలుగనున్నట్లు తెలిసింది. ఎన్నికల నాటికి ఎన్నికల కమిషన్ నిబంధనల్లో మార్పులు చేసే అవకాశముందని పోలీస్ అధికారులు భావిస్తు న్నారు. మూడేళ్లు పూర్తి చేసు కున్న అధికారులు పక్క జిల్లాలో స్థానం కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునేం దుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు తెలివిగా ముందుగా పొరుగు జిల్లాలో పని చేసి ఎన్నికల సమయానికి తిరిగి తాము కోరుకున్న జిల్లాకు వచ్చే అవకాశం ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 76 ఫ్యాక్షన్ గ్రామాలు న్నాయి. ఎన్నికల సమయంలో గొడవలు జరిగేం దుకు అవకాశమున్న సమస్యాత్మక గ్రామాలు 150 వరకు ఉన్నాయి. ఒక్క కర్నూలు జిల్లాలోనే 1,630 మంది రౌడీషీటర్లు ఉన్నారు. గోనెగండ్ల మండలం కున్నూరుకు చెందిన సిద్దప్ప కోడుమూరులో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన సంగతి విదితమే. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో రాజకీయ వైరాలు పెరిగిపోయాయి. ఈసారి ఎన్నికల్లో ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా పలు పోలీస్ స్టేషన్లకు సమర్థులైన అధికారులను నియమించాల్సిన ఆవశ్యకత ఉంది. పోలీస్ ఉన్నతాధికారులు సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వకుండా అధికార పార్టీ నేతలు సిఫారసు చేసిన అధికారులకు స్థానాలు కేటాయించినట్లయితే వివాదాలు తలెత్తే అవకాశముంది.

పేదలకు అండగా వైఎస్ఆర్ పెన్షన్ : ఎమ్మెల్యే

పెన్షన్ కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

పెన్షన్ కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ పెన్షన్ కానుక ఈ రోజు రూ. 3 వేలకు పెంచి అర్హులైన పేద కుటుంబాలకు ఇవ్వడం వల్ల కొండంత అండగా ఉంటుందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. టిడిపి నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోద్దని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని మరోసారి ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎపిసిడిపిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు రాగల వెంకటరమణ, ముంతల మధు రాణి, మాజీ జెడ్పిటిసి చిన్న మద్దిలేటి, మాజీ ఎంపీపీ దేశు వెంకట్రామిరెడ్డి, కన్వీనర్ బారెడి శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు బురం శివలింగం, మార్కెట్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. **రుద్రవరం :** అవ్వాతాతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పెన్షన్ రూ 3 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి కొత్తగా మంజూరైన 103 పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు. అవ్వ తాతలకు ఇచ్చిన హామీని నెరవేర్చి వారికి చేదుడుగా.. మిగతా 6వ పేజీలో...

సమాన పనికి సమాన వేతనం అమలెక్కడ..?

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం - ఆత్మకూరులో చెవిలో పూలతో నిరసన
- 10వ రోజు మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం 98 శాతం హామీలు అమలు చేసిందన్న వాగ్దానాలలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం ఎక్కడ అమలు జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల సమ్మె పదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పాదయాత్రలో వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లు పూర్తి కావస్తున్నా అమలు చేయలేదన్నారు. మిగతా 6వ పేజీలో...

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బి.శంకరయ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బి శంకరయ్య అన్నారు. 16 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని గురువారం నాడు ఆయన సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం 21 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇచ్చి, న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను దుర్భాషలాడడం స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు తగదన్నారు. ఉన్నతాధికారులు, ఉద్యోగులకు సహాయకారిగా ఉండాలని వారి న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం చేత తగు పరిష్కార మార్గాలను చూపే విధంగా ఉండాలని అలా కాకుండా ప్రభుత్వానికి తొత్తుగా ఉండకూడదని వారు తీవ్రత స్వరంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.యం.డి.గౌస్, సిఐటియు సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు నరసింహ ఉద్యమ నాయకులు కేదాయతున్న హీదాయతుల్లా, కాంతా రావు, రమాదేవి, నీరజ సరస్వతి లింగమయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన శిబిరంలో మాట్లాడుతున్న బి. శంకరయ్య

ప్రజాశక్తి 2024 సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి క్యాలెండర్ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో ప్రజాశక్తి-2024 క్యాలెండర్ను డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజల పక్షాన ఉంటూ ప్రజలను చైతన్యం పరుస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భ యంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, ప్రజాశక్తి డోన్ విలేకరి డి.గోపికృష్ణ, ఏఈలు సురేష్,హితేష్, వైసిపి నాయకులు సతీష్,తెలుగు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంకు ప్రత్యామ్నాయ చర్యలు

- ప్రజలు సహకరించాలి : మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపల్ సిబ్బంది సమ్మెలో ఉన్నందున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని, అందుకు నగరం పరిశు భ్రంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు స్ట్రీట్ లైట్, వాటర్ వర్క్స్ సమ్మెలోకి వెళ్లడం జరిగిందని అందుకు సంబంధించి పట్టణంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని తెలిపారు. దాదాపు 679 మంది వివిధ విభాగల్లో పని చేస్తున్న మున్సిపల్ సిబ్బంది సమ్మెలోకి వెళ్లార న్నారు. పట్టణంలో చెత్త సేకరణకు ఇబ్బంది లేకుండా ఉన్న రెగ్యులర్ సిబ్బందితో పాటు 50 మంది వర్కర్ల ను తీసుకున్నామని,మరో 100 మంది ని తీసుకుంటున్నట్లు తెలిపారు. మొత్తం 250 మంది సిబ్బంది చెత్త సేకరించాలంటే కొంచెం కష్టమే కాబట్టి ప్రజలు చెత్తను రోడ్లపై న వేయకుండా ఇళ్లలో ఉంచుకోవడం లేదా డస్ట్ బీన్ లలో వేయాలని, సిబ్బంది వచ్చి తీసుకెళ్తుందని చెప్పారు. సమ్మె కాలం పూర్తి అయ్యేవరకు ప్రజలందరూ ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, అప్పుడే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ప్రజలు ముందుకు సాగాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ వస్తే రూ. 3 లక్షల వరకు రుణమాఫీ

- నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహా యాదవ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాపై మొదటి సంతకం, వంట గ్యాస్ సిలిండర్, ప్రభుత్వ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయడం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, కొమ్మూరి కొట్టాల, నాగమల్ల కుంట గ్రామాలలో బేతంచెర్ల మండల అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యం లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరంకుశంగా పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో ఓడించి, కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చే విధంగా ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జనార్ధన్, న్యాయవాది పి జీవన్ బాబు, బోయ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బు యాదవ్, మండల అధ్యక్షుడు వడ్డే రామాంజనేయులు, జిల్లా కార్యదర్శులు లోక్నాథ్, నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లికార్జున, కన్వీనర్ మధు, ఆసిఫ్ బాషా, బషీర్, మొహిద్దిన్, మధుసూదన్ ,మహేష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న లక్ష్మి నరసింహ యాదవ్

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆర్థర్

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. గురువారం మండలంలోని మద్దూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశీస్సులు ప్రభుత్వానికి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ వర్జినియా , ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీటీసీ బషీర్ అహ్మద్, వైసిపి నాయకులు మొల్ల.జబ్బార్, గౌస్ భాషా, చాంద్ బాషా, వైసీపీ మండల నాయకులు ముడియాల వెంకట రమణారెడ్డి, రాములమ్మ, భీమశేఖర్, మారెన్న, స్వామిదాసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కాంతారావు

వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డిఎంహెచ్వో

ప్రజాశక్తి - కొత్తపల్లి

చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్నారులకు రుచికరమైన భోజనం అందించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కాంతారావు నాయక్ తెలిపారు. గురువారం కొత్తపల్లిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. అలాగే మండలంలోని పాలెం చెరువు, చదరంపెంట, ఎర్రగుంట్ల గూడెంలలో జరుగుతున్న సికిల్ సేల్ అనీమియా రక్త పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుగూడెంలలో ఉన్న చెంచులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ఆరోగ్యంగా ఉంటే అన్ని రంగాల్లో ముందుకు వెళ్తారని అన్నారు. వైద్య సిబ్బంది త్వరితగతి సికిల్ సెల్ సర్వేను పూర్తి చేసి ఎవరైన ఈ వ్యాధిబారిన పడ్డారేమో గుర్తించాలన్నారు. ఈ వ్యాధిసోకిన వారికి ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా రూ.10 వేలు పింఛన్ ఇస్తుం దన్నారు. మూడు గూడెలలో సుమారు 90 మంది గిరిజ నులకు వైద్య పరీక్షలు చేయగా ఎవ్వరికీ ఈ వ్యాధి లేదని గుర్తించామన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి చిన్నారులకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి దీపానాగవేణి, సీహెచ్ బాలకృష్ణ, ఏఎన్ఎం సరిత, ఎంఎల్హెచ్పి శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మహానంది తహశీల్దార్ జనార్దన్ శెట్టికి జర్నలిస్టులు గురువారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన తాహసిల్దార్ జర్నలిస్టుల ఇళ్లస్థలాలకై ఉన్నత అధికారులతో చర్చించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి విలేకరి బాలకృష్ణ, సిటీ కేబుల్ రిపోర్టర్ కృష్ణమూర్తి బాబు, సూర్య రిపోర్టర్ వెంకటశివుడు, ప్రజాశక్తి రిపోర్టర్ మహేష్ బాబు, పల్లె వెలుగు రిపోర్టర్ నాగరాజు, టీ మీడియా రిపోర్టర్ రఫీ, శీను, చంద్రలు పాల్గొన్నారు.

తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : బిసి ఇందిరా

ప్రజాశక్తి - బనగానపల్లె

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రాంభూపాల్ నగర్లో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ ఇందిరా బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మహిళల అభివృద్ధి చంద్రబాబు పాలనలోనే సాధ్యమన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటిలో మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యా కానుక పథకం కింద ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15000 ఇవ్వనున్నట్లు తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరుద్యోగుల యువత భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, నాయకులు రాయలసీమ సలాం, టిప్ టాప్ కలాం, అత్తార్ అను, బచ్చు భాస్కర్, ఎర్రబోలు శరత్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరా

వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలోని వైసిపి నాయకులు, ఎస్టీలు, మైనారిటీలు టిడిపిలో గురువారం చేరారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, మాజీ సర్పంచి స్వామి నాయక్, లక్ష్మణ్ నాయక్, మున్ని నాయక్లతో పాటు 50 ఎస్టీ కుటుంబాలు, చిన్న మౌలాలి, హుసేన్ సాహెబ్, నురుల్లా, చిన్న ముర్తుజాలతో పాటు 20 మైనార్టీ కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరికలు

చెంచుల అభివృద్ధికి ఆదివాసి న్యాయ మహా అభియాన్

- జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో చెంచులు నివాసం ఉంటున్న ప్రాంతాలు, వారి జీవన ప్రమాణాలు పెంపొందించి అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నుండి ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమంపై సంబంధిత గిరిజన ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా. రవీంద్రారెడ్డి, డీఆర్‌ఓ పి.వి. శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, సంబంధిత 14 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని 42 చెంచుగూడాలలో దాదాపు 8750 మంది గిరిజనులు నివసిస్తున్నారని, వారి జీవన ప్రమాణాలను పెంపొందించి అభివృద్ధిలోకి తెచ్చేందుకు నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 11అంశాలకు సంబంధించి హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, మొబైల్ మెడికల్ యూనిట్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్, మల్టీ పర్పస్ సెంటర్స్, మొబైల్ టవర్ల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. చెంచుల ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై ఈ నెల 15వ తేదీలోగా నివేదికలు అందజేయాలని సంబంధిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పేదలకు అండగా వైఎస్ఆర్ పెన్షన్ : ఎమ్మెల్యే

5వ పేజీ తరువాయి..

నిలిచారన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మరల ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ మబ్బు బాలస్వామి, వైసిపి సీనియర్ నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, మద్దిలేటి, వైసిపి నాయకులు దేవగుడి జాకీర్ హుస్సేన్, హరి నగరం వైసిపి నాయకుడు సవరం నాగ ముని, పలువురు అధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి

ఈర్నపాడులో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఈర్నపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గురువారం ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాన్ని, సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులపై ప్రశ్నిస్తున్న టిడిపి నాయకులకు నాడు-నేడు ద్వారా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని మరోసారి ఆదరించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడి చిన్న సంజీవరెడ్డి, సర్పంచ్ దొర్నిపాటి వెంకట లచ్చుమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి, ఎర్రం గోపాల్ రెడ్డి, ఓంకార దేవస్థానం చైర్మన్ అన్నం విశ్వనాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు బూరం శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ రషీద్

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని 2వ వార్డు పరిధిలో రూ.6 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్ గురువారం భూమి పూజ చేశారు. ముందుగా 2వ వార్డు కౌన్సిలర్ మారుబోతుల విజయ్ కుమార్, మారుబోతుల స్వామి ముఖ్య అతిథులను గౌరవంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎ.రషీద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టి, మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ముందుంటుందని అన్నారు. ఎపి ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా సహకారంతో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి, కాంట్రాక్టర్ కలిముల్లా, వైసిపి నాయకులు షఫీ ఉల్లా, మాజీ వార్డు కౌన్సిలర్ లాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-డోన్

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను పంపిణీ చేసినట్లు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.శాలిని ప్రకాష్ తెలిపారు. గురువారం ఎల్ఐసి రంగారెడ్డి ఆర్థిక సౌజన్యంతో చిన్నపూదెళ్ల హై స్కూల్ నందు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు కె.శాలిని ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రాజాసుజాత,శారదాదేవి,సువర్ణ,పాఠశాల హెడ్మాస్టర్ ఉమ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను అందిస్తున్న ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు

ఎస్‌పిడి వ్యాఖ్యలపై సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆగ్రహం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : గత 14 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన ఆందోళనపై ఎస్పిడి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలపై సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమ్మెలో ఉన్న కేజీబీవీ ఉద్యోగులను టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని, కొత్తవారిని తీసుకోవాలని ఎస్పిడి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మె చేయుటకే హక్కు కూడా మాకు లేదా.. అంటూ మండిపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అడగడం మేము చేసిన నేరమా అని ప్రశ్నిస్తున్నారు. కేజీబీవీ ప్రారంభం చినప్పటి నుండి పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచడం లోనూ ప్రిన్సిపాల్స్ సిబ్బంది పాత్ర ఎంతో ఉందని అలాంటివి ఎస్పిడి విస్మరించి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని అంటున్నారు.

కేజీబీవీలను ఇంటర్మీడియట్ స్థాయికి తీసుకెళ్లాం

కేజీబీవీలను ఇంటర్మీడియట్ స్థాయికి తీసుకొచ్చామని, అలాంటి మమ్మలను తొలగిస్తామని ఎస్పిడి బెదిరించడం బాధాకరం. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం రోజు మహిళా ఉపాధ్యాయులను మీరు దద్దమ్మలు కాబట్టి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి ధర్నాలు చేస్తున్నారని ఎస్పిడి వ్యాఖ్యానించడం సరికాదు. నలుగురు ఐదు మంది నుండి ఆ ప్రాంతాల్లో డ్రాప్ లేకుండా ఈ రోజు పాఠశాలకు వచ్చేలాగా మేము కృషి చేశాం.

- రమాదేవి, కేజీబీవీ ఉద్యోగి మహానంది.

ఉద్యోగులను బెదిరించడం సరికాదు

తండ్రి లాగా ఉండి ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య పరిష్కరించాల్సిన ఎస్పిడి ఉద్యోగుల పట్ల అలా మాట్లాడడం సరికాదు. ప్రభుత్వ ప్రతినిధిగా మారటం బాధ కలిగిస్తోంది. గతంలో పాదయాత్ర సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలనే మేము అడుగుతున్నాం.. అంతే తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు..

- హిదాయితుల్లా, జెఎసి నాయకులు.

చాలీచాలని జీతాలు

అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న మాకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారు. జీతాల్లో తేడా చేస్తున్నారు. కాబట్టి ఏళ్ల నుండి కేజీబీవీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న తక్షణమే మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

- లక్ష్మి, అటెండర్ కేజీబీవీ బండి ఆత్మకూరు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను అరెస్టు చేసిన పోలీసులు..

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత 14 రోజులుగా చేస్తున్న సమ్మె ఉధృత రూపం దాలుస్తున్న నేపథ్యంలో చలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగుల జె ఎ సి పిలుపునిచ్చారు. అందులో భాగంగా పోలీసులు ముందస్తు చర్యల భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు. గురువారం నంద్యాల టూ టౌన్ పోలీసులు సీఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులను అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. పోలీసుల అక్రమ అరెస్టులను సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడకు పోతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజులు తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఉద్యోగులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

వీర వనిత సావిత్రిబాయి పూలే : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె

మహిళా విద్యకు నాంది పలికిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ స్వామి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో భారతదేశపు తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిని సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాధవ స్వామి మాట్లాడుతూ పూలే దంపతులు బడుగు బలహీన వర్గాల వారికి, మహిళలకు అక్షరాస్యత కోసం అనేక అవమానాలు బెదిరింపులు దాడులు ఎదుర్కొని విద్యకు పునాది వేశారని కొనియాడారు. వేలాది సంవత్సరాలుగా పాతుకుపోయిన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థని రూపుమాపడానికి పూలే దంపతులిద్దరూ అనేక రకాలుగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వి. సుబ్బరాయుడు పి.సుబ్బరాయుడు జె. రామ కృష్ణ బనగానపల్లె మండల అధ్యక్షులు జె. వెంకట కృష్ణుడు, బేతంచర్ల మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, నాయకులు రాజు నాయక్, రమేష్, గోవింద నాయక్, వీరన్న, పొలియ నాయక్, రఫీ, ఎల్ల సుబ్బయ్య, చాంద్ బాషా, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలను జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టంలోని స్థానిక సిరి ప్లాస్టిక్ ట్రేడర్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సాయి మహేష్, ఎంబి. రాంబాబు నాయుడు, నవీన్ కుమార్, నిఖిలాచారి, వేణు, నాగేంద్ర, ప్రసాద్, శ్రీనివాస ఫర్టిలైజర్ అధినేత శ్రీనివాస్, రాజశేఖర్, గోకారి, బాబు, బైరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సభలు : తహశీల్దార్

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని రెండో విడత భూ రీ సర్వే జరిగిన నాలుగు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, భూ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఫేజ్ 2 లో రీసర్వే జరిగిన 4 గ్రామాలు టి లింగం దిన్నె, శ్రీరాంగాపురం, చిలకలూరు, మందలూరు గ్రామాలలో జరిగిన రీసర్వే లో రైతులకు వారి పొలముల విషయములో ఏమైనా అభ్యంతరాలు ఉన్నా, సమస్యలు ఉన్నా మరొక అవకాశంగా అప్పీలు చేసు కొనుటకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సదరు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేదీ టి. లింగందిన్న, 6న శ్రీ రంగాపురం, 8న చిలకలూరు, 9న మందలూరు గ్రామాలలో గ్రామ సభ నిర్వహించ బడునని, రైతులు గ్రామ సభకు హాజరై అభ్యంతరంలు ఉంటే అప్పీలు చేసుకోవాలన్నారు. **మహానంది :** మండలంలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద మొదటి, రెండవ విడతల్లో రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఈనెల 5 నుండి గ్రామసభలు నిర్వహించి రీ సర్వే సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని మహానంది తహసిల్దార్ జనార్ధన్ శెట్టి తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. బసవపురం, నంది పల్లె, నందిపల్లి సీతారామపురం రస్తా, మసీదుపురం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరిస్తామన్నారు. గ్రామ సభలలో మిస్సయితే రీ సర్వేపై ఏర్పాటు చేసిన గ్రామ బృంద సభ్యులు ఈనెల 16 తేదీ వరకు అర్జీలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన అర్జీలను ఈ నెల 17 నుండి 21 లోపు సంబందిత గ్రామ బృందాలు రీ సర్వేపై పునః సమీక్షించి సంబంధిత పరిష్కార నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు అందినట్లు తెలిపారు. **పగిడ్యాల :** భూముల రీ సర్వేపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ భారతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముచ్చుమర్రి, మూర్వకొండ గ్రామాలలో భూ రీ సర్వే కోసం రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనె 6వ తేదీన మూర్వకొండ, 9న ముచ్చుమర్రిలోని ఆయా సచివాలయాల సమీపాన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీ సర్వేకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 5వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాతపూర్వకంగా సమీప సచివాలయంలోని విఆర్ఒకు, గ్రామ సర్వేయర్‌కు అర్జీలను సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు టి.నాగరాజు

అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలి

- వైసిపి నాయకులు టి.నాగరాజు

ప్రజాశక్తి - పాములపాడు

అక్రమ లే అవుట్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలని వైసిపి మండల నాయకులు, సచివాలయల కన్వీనర్ల ఇన్చార్జి టి.నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాములపాడు మండలంలో విచ్చలవిడిగా అక్రమంగా లేఔట్లు వేస్తున్నారని, ఎలాంటి కుడా అప్రూవల్ లేకుండా వెంచర్లు వేస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిం చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణంలో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ 1809 జనవరి 4న పారిస్ లో జన్మించిన బ్రెయిలీ ప్రమాదవశాత్తు చిన్న వయసులోనే కళ్ళుపోయి,అంధుడైనాడని ఆ తర్వాత అందుల పాఠశాల యందు విద్యనభ్యసించిన ఆయన చురుకుదనాన్ని చూసి ఉపాధ్యాయులు మెచ్చుకునేవారని తెలిపారు. 17సంవత్సరాల వయసులోనే అదే పాఠశాలకు ప్రొఫెసర్‌గా నియమించారని పగలు పాఠాలు చెప్పి,రాత్రి అంధుల కోసం ఉబ్బెత్తుగా ఉండే అక్షరాలతో కూడిన 12 చుక్కలతో ఉండే లిపిని 6చుక్కల లిపిని అందుబాటులోకి తెచ్చాడన్నారు. నేడు అంధుల లిపి ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపి వాడుతున్నారని ఈరోజు సంగీతానికి కూడా బ్రెయిలీ లిపి వాడుతున్నారని ఓటుహక్కు ఉపయోగించుకునేవారి కోసం బ్రెయిలీ లిపి వాడుతున్నారని తెలిపారు. ఇంకా వారికి ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి, పోషకాహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంధుల పాలిట దేవుడు బ్రెయిలీ అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు శివ ప్రసాద్, సుబ్బారెడ్డి,రవిశేఖర,లక్ష్మయ్య, వెంకటరమణ, వెంకటలక్ష్మీ, రాధ,అల్లిపిర, రఘునాథ్,లక్ష్మీ కాంత రెడ్డి, సుబ్బారాయుడు, మధుసూదన్ రెడ్డి,విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు,శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి,రమేష్,దేవేంద్రప్ప,భానుప్రకాష్ రెడ్డి, భారతి, మునిరాజు, మహేష్,అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

బాల అకాడమీ పాఠశాలలో ప్రపంచ అంధుల దినోత్సవం

నంద్యాల: నంద్యాలలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాలకాడమీ పాఠశాలలో ప్రపంచ అంధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలెక్కడ..?

5వ పేజీ తరువాయి..

ఉద్యోగులకు, ఇంజనీరింగ్ సెక్షన్, శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎలక్ట్రీషియన్స్ మొత్తాన్ని ఆప్కాస్‌లో చేర్చి ప్రతి నెలా 1వ తేదీ నుండి 5వ తేదీల్లో జీతాలు ఇస్తారని చెప్పిన ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే పిఆర్‌సి మరిచిపోయారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులకు పెన్షన్, మెడికల్ లీవ్, సరెండర్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడానికి మంత్రి బొత్స సత్యనారాయణకు ఇంకా ఎన్ని సంవత్సరాలు టైం కావాలని విమర్శించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు గొడుగురాజు, జోసెఫ్, నాగన్న, పెద్ద నాగరాజులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర 10వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికులు ప్రసాద్, తిమయ్య, నాగన్న, మోహన్, సురేష్, దానమయ్య, రవి, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగుతుందని సిఐటియు నేతలు పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు, అర్హులైన కార్మికులకు ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కే. మహ మ్మద్ గౌస్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులలు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరింది. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సూరజ్ గ్రాండ్ వద్ద గురువారం జరిగిన నిరసన ధర్నాకు పలు సంఘాలతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి భాస్కరా చారి నాయకులు రామకృష్ణ, ఆదాము, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సిద్ధయ్య జె.కమలాకర్‌లతోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి కే. మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, అధ్యక్షులు చింతలయ్య, మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు షణ్ముగరావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చెప్పిన మాటలను నెరవేర్చాలని పేర్కొన్నారు. డిమాండ్ల సాధనకు జరుగుతున్న చర్చలలో ప్రభుత్వం ముందుకు రావాలని, లేకుంటే నిరవధిక సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సమ్మెలో మున్సిపల్ కార్మికులు

ప్రభుత్వానివి ఉత్తుత్తి జిఒలు

5వ పేజీ తరువాయి.. **ఆత్మకూర్ :** ప్రభుత్వం స్పందించి అంగనవాడిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. యూనియన్ నాయకురాలు సుధారాణి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీలను బెదిరింపులకు గురి చేస్తే భయపడే ప్రసక్తి లేదని, ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవరాయుడు, వీరన్న హెచ్చరించారు. కొత్తపల్లిలోని అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలియజేసి మాట్లాడారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు ఈ హరిత, మండల నాయకురాలు నాగమణి, శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండిపెంటలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎఐటియుసి ఆధ్వర్యంలో అఖిల పక్షాల నాయకులతో కలిసి భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ కార్యదర్శి రమణమ్మ, అధ్యక్షురాలు కాశమ్మ, టీచరు, హెల్పర్స్ పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాలలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కబడ్డీ ఆడి నిరసనను వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రాములమ్మ, పద్మావతి, అనురాధ, వరలక్ష్మి, శ్యామల, ప్రభావతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 24వ రోజు కొనసాగింది. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ నాయకురాలు శివలక్ష్మి, శ్రీలత, రవణమ్మ బాయ్, నాగమద్దమ్మ, నాగమణి, హేమలత, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** జూపాడు బంగ్లా మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు తాసిల్దార్ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి వెలుగు ఆఫీస్ దగ్గరకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు వెంకటరమణ, ప్రసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.ఏసురత్నం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ, సిఐటియు నాయకులు పద్మావతి మాట్లాడారు. అనంతరం నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. **వెలుగోడు :** వెలుగోడు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలకు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి మద్దతు తెలిపి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త అంగన్వాడీల న్యాయమైన సమస్యలకు పరిష్కార మార్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పకుండా తీరుస్తామని అన్నారు. రాఘవరెడ్డి, శ్రీరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : దున్నపోతుకు వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీలు

పాములపాడు నిరవధిక సమ్మెలో అంగన్వాడీలు

వెలుగోడు : అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి

IN THE COURT OF PRINCIPAL JONIOR CIVIL JUDGE: NANDYAL
O.S.62/2022

Gajulapalle Kiran. ...Plaintiff

V/S

Mamilla Venkata Rama Krishnaiah
(Died by L.Rs) Mamilla Madhavi Latha and others. ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 1 TO 3

1.Mamilla Madhavi Latha,
W/o. late Venkata Rama krishnaiah,
2. Mamilla Naga Susmitha,
D/o. late Venkata Rama Krishnaiah,
3. Mamilla Naga Bharath,
S/o. late Venkata Rama Krishnaiah.
No. 1 to 3 are residents of H.No.25/642/A, Sreenivasa Nagar, Nandyal, Kurnool District.

Take notice that the plaintif has filed the above suit against you and others for recovery of amount of Rs.6,15,523/- due under suit promissory note, and the said case posted on 22-01-2024 for making your appearance. In case of default in appearing on 22-01-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా తేది 22/01/2024

M. Siva Sankara Reddy
K. Gouri Shankar,
Advocates, Nandyal

IN THE COURT OF THE PRINCTPAL JUNIOR CIVIL JUDGE, NAND YAL
ORIGINAL SUIT NO.206/2022

Andhra Pragathi Grameena Bank, Main Branch, Nandyal, Kurnool District Represented by its Branch Manager. ...Plaintiff

-Versus-

1. Mandla Swami Reddy
2. Mandla Swami Reddy
3. Chawtapalli Paradesi. ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.1 & 2

1st DEFENDANT:
Mandla Swami Reddy, S/o. Hussain Reddy, Talamudipi village, Midthuru mandal, Kurnool District
2nd DEFENDANT:
Mandla Swami Reddy, S/o. Hussain Reddy, Talamudipi village, Midthuru mandal, Kurnool District

Take notice that the plaintiffs bank has filed the above suit against both of you and another for recoveryjof amount of Rs.6,30,801/- due under loan account, and the said case posted on 31-01-2024 for making your appearance. In case of default in appearing on 31-01-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ : 31-01-2024

M.Siva Sankara Reddy,
Advocate,
Nandyal

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల
O.S. NO.134/2022

A.రామ సుబ్బారెడ్డి. ...వాది

వర్సెస్

పోశం జానకి దేవి భర్త లేటు రాజశేఖర్ రెడ్డి
S.B.I.కాలనీ నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా
...ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది , ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి. ప్రతివాది అయిన నీవు వాది దగ్గర రు. 3,80,000/- అప్పు తీసుకుని 9-12-2018 వ తేదీ బాండు రాయించి ఇచ్చిన భాపతిగాను అసలు,వడ్డీ మొత్తము 6,53,346/- రాగోరి వాది మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ.22-1-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 22-1-2024

ఇట్లు
S.రామ తులసి రెడ్డి,
వాదిపరం అడ్వకేట్స్,
నంద్యాల